నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 26-12-2023 పేజీలు6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం




## గంగమ్మా...చల్లంగా చూడమ్మా..!

### సునామీ వచ్చి 19 ఏళ్లు

### నేడు ఘనంగా వాల్తేరు బీచ్‌లో గంగమ్మ పూజా కార్యక్రమం

### హాజరు కానున్న కేంద్ర , రాష్ట్ర మత్స్య శాఖ మంత్రులు

### రూపాల పరషోత్తం, సీదిరి అప్పలరాజులు

**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ :**విశాఖ సముద్రంలో సునామీ వచ్చి 19 ఏళ్లు పూర్తి కావొస్తుంది. విశాఖ బీచ్‌ను అతలాకుతలం చేసి మత్స్యకారుల్లో అలజడి సృష్టించిన సునామీ మళ్లీ తమ ప్రాంతాల్లో రావొద్దంటూ మత్స్యకారులు ఆ రోజు నుంచీ ప్రతీ ఏటా క్రమం తప్పకుండా గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్నారు. పెదజాలరిపేట గ్రామ సేవా సంఘం ఆధ్వర్యములో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా వాల్తేరు డిపో వెనుకనున్న బీచ్ లో గంగమ్మ పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నారు. ఈ పూజా కార్యక్రమానికి కేంద్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి రూపాల పరషోత్తం, ఏపీ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పల రాజు, విశాఖ పార్లమెంట్ సభ్యులు, పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీఎస్ సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,ఎమ్మెల్సీ వంశీ కృష్ణతో పాటు సాంప్రదాయ మత్స్యకారులు, ఇతర మత్స్యకార గ్రామాల సంఘాల ప్రతినిధులు, మత్స్యకార మహిళలు వేలాది సంఖ్యలో పాల్గోనున్నారు. సముద్రం మీద చేపల వేట చేసుకుంటున్న మత్స్యకారులను, తీరప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను చల్లగా చూడమంటూ పూజలు చేయనున్నారు. సునామీ లాంటి విపత్తులు రానీయకుండా తమపై కరుణ జూపాలంటూ బీచ్ లో గంగమ్మ తల్లికి పూజలు చేస్తారు.

### వాజ్‌పేయి కారణంగానే

## దేశ సర్వతోముఖాభివృద్ధి

### ఎంపీ జీవీఎల్ నర్సింహారావు



**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ :** దేశ రూపు రేఖలను త్వరితగతిన మార్చేసిన మహనీయుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అటల్ బిహారి వాజపేయి జయంతి కార్యక్రమంలో భాగంగా మెడికవర్ ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వాజపేయి స్వర్ణ చతుర్భుజి, సర్వ శిక్ష అభియాన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, స్వజల ధార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పోక్రాన్ అణు పరీక్షలు తదితరాలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లిన మహనీయుడు అని కొనియాడారు. బీజేపీ జిల్లా మిగతా 2లో

## 27కు చేరిన కొవిడ్ కేసులు

### రోజు రోజుకూ పెరుగుతున్న బాధితులు



### అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**విశాఖపట్నం, డిసెంబరు 25, మేజర్‌న్యూస్ :**విశాఖ జిల్లాలో కోవిడ్ కొత్త వేరియెంట్ కేసులు పెరుగుతున్నాయి. వరుసగా నాలుగో రోజు కూడా కొత్త కేసులు నమోదుకావడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 70 మందికి పరీక్షలు నిర్వహించగా,అందులో పది మంది వరకూ కొత్త వారికి పాజిటివ్ అని తేలింది. ఆదివారం11 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరిలో కేజీహెచ్‌లో పరీక్షలు చేయించుకున్న ఎనిమిది మందికి పాజిటివ్‌గా నిర్ధారణ కాగా, ప్రైవేటు ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకున్న మరో ముగ్గురికి పాజిటివ్‌గా తేలింది. తాజా కేసులతో జిల్లాలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 27కు చేరింది. వీరిలో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, 15 మంది హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారు. కొవిడ్ పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మాస్క్ ధరించడంతోపాటు సామూహిక ప్రదేశాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. అం దోళన చెందాల్సిన పని లేదంటూనే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. విమ్స్, కేజీహెచ్, టీబీ ఆస్పత్రుల్లో కోవిడ్ కేసుల కోసం ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళన చెందకుండా అవసరమైన చర్యలను తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉంది. ప్రయాణాలు తగ్గించుకోవాలని, ఎక్కువగా మంచులో ప్రయాణం చేయొద్దని వైద్య అధి కారులు అప్రమత్తం మిగతా 2లో

## నేటినుంచి ఆడుదాం ఆంధ్రా

### క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ పోటీలు-పోటీల్లో పాల్గొననున్న

### 1,42,728 మంది క్రీడాకారులు-క్రీడా సంబరానికి ఏర్పాట్లు పూర్తి



**విజయనగరంబ్యూరో, డిసెంబరు 25, మేజర్‌న్యూస్:** నేటి నుంచి జిల్లాలో భారీ క్రీడా సంబరం ప్రారంభం కానుంది. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ స్థాయిల్లో జరిగే ఈ పోటీల్లో వందలాది మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రంగం సిద్ధమయ్యింది. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలకు స్పోర్ట్స్ కిట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు ఇవ్వనున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో మంగళవారం నుంచి జిల్లా వ్యాప్తంగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గత నెల 20 నుంచి తమ పేర్లను సచివాలయాల్లో ఉచితంగా పేర్లను రిజిష్టర్ చేయించుకున్నారు. ఇలా ఇప్పటికు వరకు సుమారుగా లక్షా, 42 వేల, 728 మంది క్రీడాపోటీలకు పోటీలకు ముందుకు వచ్చారు. ఇప్పటికీ కూడా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధపడే వారికి అవకాశాన్నికల్పించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో ఈ పోటీలు జరుగతాయి. క్రీడల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా యంత్రాంగం, వీటిపై ఇప్పటికే విస్తృత ప్రచారాన్ని నిర్వహించింది. ప్రతీ గ్రామంలో, మండల కేంద్రాల్లో మిగతా 2లో

## ప్రజలంతా శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలి

### క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం,డిసెంబర్25,మేజర్‌న్యూస్:** ప్రజల చిత్తశుద్ధి దేవదేవుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో ఎల్లవేళలా వర్ధిల్లాలని అన్ని వర్గాల ప్రజలు మానసిక ప్రశాంతత పొందాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆకాంక్షించారు. సోమవారం క్రిస్టమ స్ శుభ సందర్భంగా పార్వతీపురం కేంద్రంలోని పేరు మోసిన చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు కుటుంబ సమేతంగా జరిపారు. ఈ సందర్భంగా శాంతి సందేశమే క్రీస్తు సందేశమని అది పాటించిన వారంతా ధన్యులు కాగలరని అన్నారు. పరమత బేధం లేకుండా సర్వమత సౌభ్రాతృత్వాన్ని పాటించడమే మానవాళి మనుగడకు రక్షా అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల ఆనందదాయకమైన జీవితం గడిపే విధంగా క్రీస్తు చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధికారులు అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా చేరుకొని ఎమ్మెల్యేను అభినందించడం కనిపించింది. పత్రికా సంఘం ఏపీయూడబ్ల్యూజే తరపున విలేకరుల బృందం సంబంధిత శాఖ సభ్యులు గంగి శ్రీనివాసరావు, ఏ కిషోర్, జి గోపాల్ రావు, బి రాజశేఖర్, ఆర్ సుధాకర్ రావు, ఆర్ ఎస్ ఎన్ మూర్తి, సత్యానందరావు, భగవాన్ దాస్, టీవీ ఫైవ్ శేఖర్, సాక్షి నవీన్, రాము తదితరులు ప్రత్యేకంగా కలుసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను అభినందిస్తూ కేకు కట్ చేసి అందరితోనూ ఆనందాన్ని పంచుకోవడం కనిపించింది.క్రిస్టమస్ సందర్భంగా తనను అభిమానించి అభినందించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అందరికీ విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సంతోష గడియలను గడపడం కనిపించింది. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీల వైఎస్ఆర్సిపి నాయకులు కొండపల్లి బాలకృష్ణ బొమ్మి రమేష్, చైర్పర్సన్ ప్రతినిధి మాజీ కౌన్సిలర్ మిగతా 2లో

## పవన్ కళ్యాణ్.. మాతో పొత్తుకు రావాలి

### -ఆయనే సీఎం అభ్యర్థిగా &ప్రకటిస్తా -ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్

విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనవరి ఒకటో తేదీ లోగా తమతో ఎన్నికల పొత్తు కోసం ముందుకు రావాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ కోరారు. ఆశీలమెట్టలో గల ప్రజా శాంతి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమతో పొత్తుకు వస్తే పవన్‌ను సీఎం అభ్యర్థిగా పవన్ కళ్యాణ్‌ను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం చంద్రబాబు వెంట పవన్ వెళ్తే నష్టపోవడం తప్పితే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. తెలంగాణాలో బీజేపీతో సరైన నిర్ణయం తీసుకోలేదని అందుకే అక్కడ జన సేనను తరిమేశారు అని ఎద్దేవా చేశారు. ఏపీలో చంద్ర బాబు నాయుడు 14 ఏళ్లలో అవినీతి పాలన తప్పా అభివృద్ధి ఏమీ చేయలేదన్నారు. ప్రత్యేక ప్యాకేజీ, హోదా సాధించలేక పోయారు అని విమర్శించారు. నిరాశ్రయులైన వారికి అన్ని సదుపాయాలు తాను కల్పిస్తున్నానన్నారు. వచ్చే జనవరి 30 న గ్లోబల్ పీస్ సమ్మిట్ హైదరాబాద్ లో జరుగుతుందని దీనికి దేశంలోని ప్రముఖులను ఆహ్వానించాను అని వివరించారు. చాలా మందికి ఇప్పటికీ మేరీ క్రిస్మస్ అంటే ఏమిటో అర్థం తెలియదు అని యేసు క్రీస్తు మన పాపం కోసం చనిపోవడం మేరీ క్రిస్మస్ అన్నారు. యేసు క్రీస్తు 33 న్నర ఏళ్లు ఈ లోకంలో జీవించారన్నారు. యేసు క్రీస్తు తరువాత ఇటువంటి రక్షకుడు ప్రపంచంలో పుట్టలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, రెండు వేల సంవత్సరాల తరువాత మళ్ళీ వస్తాను అని యేసు క్రీస్తు చెప్పారు అని గుర్తు చేశారు. లోకం అంతా స్వార్థం, పాపం పెరిగిపోయింది అని విచారం వ్యక్తం చేశారు.








## నిబంధలకు విరుద్ధంగా డబుల్ లోడులతో చెఱకు ట్రాక్టర్లు తరలింపులు

### ప్రజలకు ఇబ్బందులు.



వంగర డిసెంబరు 25 మేజర్ న్యూస్ సోమవారం నాడు మధ్యాహ్నం12.30 గంటలు సమయంలో అతి బరువుతో చెఱకుట్రాక్టర్ మండల కేంద్రంవంగర గ్రామం బస్ స్టాండు వద్ద ను కొద్దిపాటి ఎక్కుడును ఎక్కలేక పోవటంతో గంటఅనంతరం మరో ాలీట్రాక్టర్ వచ్చి,రెండు ట్రాక్టర్లు కలిసి లాగితేతప్ప ఆ చెఱకు ట్రాక్టర్చిన్నపాటి ఎక్కుడు వద్ద లాగలేకుండా ఉందంటే, మరి ఎంతబరువులతో చెఱకుట్రాక్టర్లు మళ్లిస్తున్నారో నన్నది ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు. సంకిలి షుగర్ ఫ్యాక్టరీవారు నిబంధనలకు పాతర వేస్తూ డబుల్ లోడ్లుతో చెఱకును ఇష్టానుసారంగా తరలిస్తున్నప్పటకీ సంభందిత అధికారులు కానీ,ఏ ఒక్క అధికారులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.ఇరుకైన రోడ్లు మీదుగా,మండల కేంద్రం బస్ స్టాండ్ వద్ద నుగల షాపులు కు అనించిడబుల్ లోడ్లు వేసుకొని తిరుగు తుండటంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ షాపుమీదును ఈ చెఱకు ట్రాక్టర్లు పడిపోయి ఏంప్రమాదం సంభవిస్తుందొ తెలియని పరిస్థితువల్ల నిత్యం ప్రజలు తోఉన్నటువంటి ప్రదేశంలో షాపు యజమానులు,ప్రజలుబారీ తిరుగు తున్నచెఱకు ట్రాక్టర్లు వల్ల ఆందోళనమద్య కొట్టుమిట్టాడుతున్నారు.అంతేకాకుండా పూర్తిగా పాడై గొతులతో ఉన్న రోడ్లుబరువైన చెఱకు ట్రాక్టర్లు వల్ల పూర్తిగారోడ్లు పాడైనప్పటికీ బారీ లోడ్లుతో చెఱకు ట్రాక్టర్లు మండలంలో మిగతా 2లో

# సిక్కోలు చైతన్య కిరణం



శ్రీకాకుళం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ అతితక్కువ సమయం లో జన ఆదరణ పొందిన వ్యక్తి శక్తి, మన యువ కిరణం, మాజీ ముఖ్యమంత్రి నరసన్నపేట శాసనసభ్యులు శ్రీ ధర్మానకృష్ణ దాసు తనయుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఒక అవ్వ తాతకు ఒక మనవడుగా , ఒక యువతీ యువనకు సోదరుడుగా,ఒక రైతన్నకు తోటి రైతన్నగా,కష్టం ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రత్యక్షమయే ఆపద్బాంధవుడుల, ప్రజా సేవకులకు కావలసిన లక్షణాలు ఇవే కదా!ప్రజాసేవయే పరమాత్మని సేవ అని మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా నమ్మిన యువ కెరటం మన డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య .. చెడు అనే రోగాన్ని నరసన్నపేట నియోజకవర్గంలో లేకుండా చేసే ప్రజా చైతన్య డాక్టర్ మన డాక్టర్ కృష్ణ చైతన్య . గురువును మించిన శిష్యుడని మనం వింటున్నాం, కానీ తండ్రికి మించిన తనయుడుగా వైయస్సార్ పార్టీకి భరోసా ఇచ్చే యువ చైతన్య కెరటం మన డాక్టర్ కృష్ణ చైతన్య. ఏ పని చేసినా ఒక ప్రణాళిక బద్ధంగా మొదలుపెట్టడం ప్రణాళికతో అలుపెరగని ఆత్మవిశ్వాసంతో ఆ పని పూర్తి చేయడం. ఆయనకు వెన్నతో పెట్టిన విద్య, సమతా మమతా పంచిపెట్టే మనసున్న మా మంచి డాక్టర్, యువతీ యువలకు దిక్సూసై, యువతకు వెన్నుతట్టే ధైర్యశాలై.యువతకు ఆరోగ్యం మంత్రయై ,రాజకీయమంత్రయై, సహాయ మంత్రయై, ఆరాధ్య దైవం మార్గదర్శి యువత కేంద్ర బిందువు ఏ కార్యమైన సఫలీకృతం చేయగలిగే ధీరుడు మన డాక్టర్ కృష్ణ చైతన్య అని నరసన్నపేట యువత చెప్పుకునే వ్యక్తి శక్తి డాక్టర్ కృష్ణ చైతన్య, నరసన్నపేట నియోజకవర్గ వైయస్సార్ పార్టీ చైతన్య సారధి ధర్మ మార్గంలో నడాయదే ధర్మాన యువసింగం పాదయాత్ర అంటే ప్రజల హృదయాలయాత్రగా భావించే ప్రజాసేవ తన లక్ష్యం, ప్రజలే తన బలం బలగం, ప్రజలే తన ధైర్యం, ప్రజలే తన సైన్యం, ప్రజల సుఖశాంతులే తన శ్వాస, ప్రజలే తన ధ్యాస, ప్రజలే తన లోకం, ప్రజలే తమ అభిమానం, ప్రజా సేవా కోసం రేయింబవళ్లు అనునిత్యం పోరాడే రాజకీయ శ్రామికుడు కృష్ణ చైతన్య, ప్రత్యర్థులు కూడా అసూయపడే మంచి మనసున్నా మహామనిషి డాక్టర్ బాబు, వైయస్సార్ పార్టీ విలువైన నిధి డాక్టర్ కృష్ణ చైతన్య, నేను మీకు ఎల్లప్పుడూ అండ దండగా మీ కుమారుడిగా మీ తమ్ముడుగా మీ అన్నగా మీ తోబుట్టువుగా మీ మనవడిగా మీలో వాడిగా ఉంటానని భరోసా ఇచ్చే యువ చైతన్య కిరణం, తనదైన శైలితో సేవా కార్యక్రమాలు సహాయ కార్యక్రమాలు చేపట్టే కార్యనిర్వాహక చాతుర్యం కలిగిన వ్యక్తి కాదు మహాశక్తి, నరసన్నపేట నియోజకవర్గం ఒకే త్రాటిపై నడిపించే చరిత్రలో ముందు ఎన్నడూ లేని విధంగా సామాజిక సాధికార యాత్రలో సుమారు 40 వేల మంది జనసంద్రం హాజరైనట్టు ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ లు తేలింది. తాను ఏ పని చేసినా ఒక యజ్ఞమే ప్రియ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు స్వయాన మెచ్చిన యువ కెరటం పార్టీలో వచ్చిన ప్రతి ఒక్కరిని సాదరంగా సోదర భావంతో ఆహ్వానించి రెట్టింపు ఉత్సాహం చూపించే చిరు ద్రాహసి మందహాసి మన ధర్మాన యువసింగం డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, సమస్య ఎక్కడ ఉన్న అక్కడకు ప్రత్యక్షమైపోతారు అ సమస్య తనదిగా భావించి వెంటనే పరిష్కరిస్తారు తండ్రి మించిన తనాయడు అనుకోవడంలో అతిశయోక్తి లేదు అది కదా ఒక నాయకుడుకి ఉండవలసిన లక్షణాలు,తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తన కార్యకర్తలకు చేదుడుగావాడొదిగా ఉంటూ తానే మంచి చెడు చూసుకుంటారు పోలకి, సారవకోట, నరసన్నపేట, జలుమూరు, మండలంలో ఆధరణ అమోగం ఈ మండలంలో తనకు బ్రహ్మరథం పడతారు దీని బట్టి అర్ధం చేసికోవచ్చు గెలుపు ఎలా ఉంటుందో

## 27కు చేరిన
# కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. మరో పక్క జీవీ ఎంసీ అధికారులు కూడా కోవిడ్ అనుమానిత కేసులను గుర్తించే పనిలో ఉన్నారు.

**కేసులు పెరిగితే నైట్ కర్ఫ్యూ...**

శర వేగంగా పెరుగుతున్న కరోనా కొత్త వేరియెంట్‌ను అడ్డుకునేందుకు కేంద్రం సోమవారం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతోనూ తాజా పరిస్థితిపై ఆరా తీస్తోంది. దేశంలో వేగంగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరిస్తోంది. ఉత్తరప్రదేశ్, కేరళలో కేసులు పెరుగుతుండడమే కాకుండా ఏడుగురు వ్యక్తులు కరోనాతో మృతి చెందిన ఘటనలున్నాయి. ఆర్టీపీసీఆర్ టెస్టులు పెంచాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. విశాఖలో గత నాలుగు రోజులుగా క్రమం తప్పకుండా కేసులు పెరుగుతుండడం జరుగుతోంది. ఇలానే కేసులు క్రమంగా పెరిగితే నైట్ కర్ఫ్యూ తప్పదన్నట్టుగా అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర స్థాయిలో దీనిపై హై లెవెల్ మీటింగ్ జరగనుంది. అప్పుడే నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

## వాజ్‌పేయి కారణంగానే
# దేశ సర్వతోముఖాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ వాజపేయి చేసిన సుపరిపాలనను గుర్తు చేసారు. ఆ మహనీయునికి గుర్తుగా డిసెంబర్ 25 వ తేదీని ప్రతి సంవత్సరం సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లా కార్యాలయంలో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. సెయిల్ డైరెక్టర్ సాగి కాశీవిశ్వనాథ రాజు మాట్లాడుతూ వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేసారని జాతీయ రహదారుల నిర్మాణం, నదుల అనుసంధానం, ప్రజలకు వంటగ్యాస్ అందించడం, టెలికాం రంగాలలో సంస్కరణలు మొదలైన ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. క్రిస్మస్ ను పురస్కరించుకొని అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కేశవకాంత్, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్‌వీఎస్ పకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి విజయానంద రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, డా. సుహాసిని ఆనంద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నేటినుంచి ఆడుదాం ఆంధ్రా

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. జట్లుగా ఆడే క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలకు ఇప్పటివరకు 12188 జట్లను ప్రత్యేక యాప్ ద్వారా రూపొందించారు. మిగిలిన క్రీడాకారులు వ్యక్తిగతంగా పోటీల్లో తలపడతారు. పోటీలకు అవసరమైన సుమారు 20,296 క్రీడా పరికరాలను ఆయా గ్రామాలకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 342 క్రీడా మైదానాల్లో పోటీలు జరగనున్నాయి. జిల్లాలోని 626 సచివాలయాల పరిధిలో క్రీడాపోటీలు జరగనుండగా, వీటి నిర్వహణలో సహకరించేందుకు 6,260 మంది క్రీడా వాలంటీర్లను ఎంపిక చేశారు. వీరందరికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేసి, అవసరమైన పరికరాలను అందజేశారు. కొంతమంది ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఒకటి కంటే ఎక్కువ క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 6 వేల మ్యాచ్‌లు జరగనున్నాయి. డిసెంబరు 26 నుంచి జనవరి 9 వరకు సచివాలయ స్థాయిలో, జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయి. ఆసక్తి ఉండి 15 ఏళ్లు పైబడిన వారికి ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించింది. ప్రతి సచివాలయం పరిధిలో క్రీడా మైదానాలను ఇప్పటికే సిద్ధం చేసి, క్రీడా సామగ్రిని తరలించారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు నగదు బహుమతి ఉంటుంది. సచివాలయ స్థాయిలోని విజేతలకు స్పోర్ట్స్ కిట్లను బహుమతిగా ఇస్తారు. క్రీడాకారులకు మైదానం వద్దే భోజన సదుపాయాన్ని కల్పించారు. త్రాగునీరు, ప్రధమ చికిత్సా కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. జట్ల మధ్య జరిగే పోటీల స్కోర్ బోర్డును ఆఫ్‌లైన్‌తో బాటు ఆన్ లైన్ ద్వారా కూడా ప్రదర్శిస్తారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పర్యవేక్షణలో విద్యాశాఖ, పంచాయితీరాజ్, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా తదితర వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో యువజన సర్వీసుల శాఖ ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తోంది.

ఆడుదాం ఆంధ్రా పోటీల వివరాలు :-

పోటీలు జరగనున్న సచివాలయాలు : 626-2 స్పోర్ట్స్ వలంటీర్లు : 6260-క్రీడా మైదానాలు : 342

క్రీడా పరికరాలు : 20,296

పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు : 142728

పురుషులు : 75873

స్త్రీలు : 27505

మొత్తం జట్లు : 12188

# ప్రజలంతా శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలి

(మొదటి పేజీ తరువాయి)

గలఅనేక గ్రామాల నుండివెల్తున్నసమయంలోప్రజలు ఇబ్బందులు నెదుర్కొం టున్నారు.ఈబరువైన చెఱకు లోడ్లుతో నడుస్తున్న ప్పుడు ప్రజలు ఇరుకు రోడ్లు మీదగా వెళ్ళటం వల్లనే కాకుండా,పల్లెగ్రామాల్లో వెళ్తున్న సమయంలో ఇరుకైనరోడ్లు,వీదుల్లో నుండిఅధిక బరుతో ప్రమాదబరితంగా వెళ్తుండటంతో తీవ్రఆందోళన చెందుతన్నారు.పూర్తిగా పాడైనఇరుకు రోడ్లు మీదుగాబారీ లోడ్లు తో వెళ్తున్నచెఅకు లోడ్లుతో ట్రాక్టర్‌లు గోతులరోడ్లు,విద్యుత్ వైర్లు ఆ బారీ చెఱకు లోడ్లుతో వెళ్తున్నప్పుడు తగిలి ప్రమాదాలు సంభవించే ప్రమాదంఉంటుందని పలు గ్రామాల ప్రజలు తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా అతి బరువైన చెఱకు ట్రాక్టర్ లోడ్లు గ్రామాల్లోనుండి,రోడ్లు మీదుగాప్రమాద స్థాయిలో వెళ్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవటంలేదన్న ఆరోపణలున్నాయి. వంగర మండలంలో గల వీవీఅర్ పేట, జకే గుమ్మడ,రాజుల గుమ్మడ,చినరాజుల గుమ్మడ,బుషింగి తలగాం,శివ్వాం, వంగర, ఎంశీ తారాంపురం,కొత్తవలస, కొప్పరవల స,నీలయ్యవలస,భగింపేట, కింజంగి, ఇ రువాడ, శీతాదే విపురం, చంద్రంపేట,చౌదరి వలస తదితర గ్రామాల్లో చెఱకు పంటను రేగిడి మండలం సంకిలి సుగర్ ఫ్యాక్టరీకి ఇక్కడ నుండి చెఱకు ను తరలింపుమొదలు పెట్టారు.అత్యధిక బరువుతో వెళ్తున్న చెఱకుట్రాక్టర్లు వల్ల ఇటు రోడ్లు, అటు గ్రామాల్లోప్రజలు,ట్రాక్టర్ లు వల్ల ఇటు రోడ్లు, అటు గ్రామాల్లో ప్రజలు, ప్రయాణీకులుఅందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలురోడ్లుపూర్తిగా పాడైననూ,అతి బరువైన చెఱకు లోడ్లుతరలిస్తుండటం వల్ల ఇన్ని ప్రమాద పరిస్థి తులు నృప్పటికి అధికారు లెవ్వరూ పట్టించుకోవటం లేదనిప్రజలు మండి పడుతున్నారు. సంభందితఅధికారులు కల్పించుకొని నిబంధనలకు అనుగుణంగా నిబంధనల మేరకు బరువులతోచెఱకు ట్రాక్టర్లను ఫ్యాక్టరీ కి తరలేటట్లుచూసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,గోతులతోఉన్నటువంటి రోడ్లు పూర్తిగా పాడవ్వకుండా చూడాలని సర్వత్రా కోరు చున్నారు.ఇలాగేబరువైన చెఱకు లోడ్లుతో ట్రాక్టర్లు,లారీలు తరలిస్తే ప్రమాదాలుసంభవించే పరిస్థితులు తప్పవని చెప్పాలి.

## ప్రజలంతా శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలి

(మొదటి పేజీ తరువాయి)

బోను ఆదినారాయణ, నిమ్మకాయల సుధీర్, భీమవరం కృష్ణమూర్తి నాయుడు సందీప్, కౌన్సిల్ సభ్యులు వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు దీవెనలతో అందరూ ఆనందంగా ఉండాలి

**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఏసుక్రీస్తు దీవెనలతో ప్రజలందరూ ఆనందంగా ఉం డాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్)అన్నారు.మండ ల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని చర్చిలో సోమవారం నిర్వ హించిన క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ మహేష్ పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచా నికి శాంతి దూతగా వెలుగొందు తున్న యేసుప్రభువు మార్గము అందరికీ అనుసరణీయమ న్నారు.అదేవిధముగా ఏసు ప్రభువు అందరికీ మంచి మార్గ నిర్దేశకులని పేర్కొన్నారు.ఈకా ర్యక్రమంలో జి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు.

## జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయండి



**వి మాడుగుల, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ జనసైనికులు పని చేయాలని మాడుగుల నియోజకవర్గ సమన్వయ కర్త రాయపురెడ్డి కృష్ణ కోరారు. మాడుగుల మండలం అవురువాడ వీరనారాయ ణం గ్రామంలో 14 గ్రామాలకు చెందిన జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మిడి శ్రీరామ్, రొబ్బా మహేష్‌తో పాటు నాయకులు గట్రెడ్డి శివాజీ, జనసైనికులు రిషి, గంగాధర్, శ్రీను, మహేష్, తాటికొండ రామకృష్ణ, గళ్ల గణేష్, కెమిశెట్టి గణేష్, చింతలూరు మూర్తి, సాయి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిట్టివలస-తగరపువలస నాగవంశం సంక్షేమ సేవా సంఘం వన సమారాధన




భీమునిపట్నం రూరల్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : నాగవంశ సంక్షేమ సేవా సంఘం, చిట్టివలస, తగరపువలస ఆధ్వర్యంలో భీమిలి మండలం, దాకమర్రి పంచాయతి, గెద్ద పేట వద్ద గల శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం మామిడి తోటలో వన సమారాధన జరిగింది. సంఘము అధ్యక్ష, కార్యదర్శి యెర్రింటి వెంకటరావు, లచ్చుబుగత గణపతి రావు అధ్యక్షతన జరిగిన సభ లో రాష్ట్ర నాగవంశ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు బొడ్డు అప్పలనాయుడు, మాజీ జనరల్ సెక్రటరీ, ఆచార్య రాంబుక్త కన్నారావు, కె.రామానాయుడు, కె. ముత్యలరావు, విశాఖపట్నం 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామాలక్ష్మి చంద్రశేఖర్, విజయనగరం నుండి కాళ్ళ గౌరీశంకర్, గాదు అప్పారావు, అవునాపు విజయ్, కార్పొరేటర్ తవిటి నాయుడు, సుంకరి సత్యారావు తదితరులు సంఘ అభివృద్ధి గురించి మాట్లాడారు. బి. సి.'డి ' నుండి బి. సి.'ఏ ' మార్చుటకోసం తమ వంతు పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు చిలక నర్సింగరావు, కోశాధికారి వై.అప్పారావు, ఉపాధ్యక్షులు నల్లి రవి కిరణ్(అమ్మ భగవాన్ రవి), నామాల తిరుపతి రావు, వై .సత్యనారాయణ, ఎల్. శ్రీనివాసరావు, ఎల్. ఉదయ భాస్కర రావు, వై. కనకరాజు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు, మహిళలకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు అవనాపు విజయ్ దంపతులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సంఘ సభ్యులు ముఖ్య అతిథులను కండువాలతో సన్మానించారు.

## చంద్రబాబుకి పదవులు కొత్త కాదు... ఆయన ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే



విశాఖపట్నం: చంద్రబాబుకి పదవులు కొత్త కాదు ఆయన రికార్డును ఎవ్వరూ బద్దలు కొట్టలేరు ఆయన ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే అని సోమవారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలలో (చక్రాయపేట, వేంపల్లి, లింగాల, వేముల, తొండూరు) కనపడని అభివృద్ధి సింహాద్రిపురంలో కనబడిందంటే మీరే అర్థం చేసుకోండిన్నారు . వాళ్ల నాన్న ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ రెడ్డి ఎంపీ గా ఉన్నప్పుడు జరగని అభివృద్ధి ఇప్పుడు జరిగిందంటే ఆలోచించుకోవాలన్నారు. పులివెందుల నియోజకవర్గ%శీ% లో అభివృద్ధి అనేది శూన్యం. ఈ నాలుగున్నర ఏళ్లలో పులివెందులలో ఉన్నవి పడగొట్టాడం, పెట్టడం ఇవి తప్ప స్థిరంగా ఒక్క పని కూడా సక్రమంగా సైకో జగన చేయలేదు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు యువతకు ఉపాధి కూడా చూపించలేదు ఒక్క ఉద్యోగం కూడా లేదు. పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే విగ్రహాలు పెట్టడం కాదు కూల్చడం కాదు రెండు రోడ్లు వేయడం, రెండు కరెంటు ఫోల్లు నాటడం కాదు పాడి పరిశ్రమ అభివృద్ధి జరిగిందా, వ్యవసాయ రంగం అభివృద్ధి జరిగిందా లేక పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందిందా లేక పర్యాటక రంగం అభివృద్ధి చేశారా ఏమి అభివృద్ధి చేశారని వాపోతున్నావు, మీరు చేసినదల్లా లిక్కర్ అభివృద్ధి చేశారు, అవినీతిని అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో రౌడీయిజాన్ని పెంచి పోషించారు, ఏమి ఉద్ధరించారని అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు మీరు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. ఇదిలా ఉండగా క్రిస్మస్ సందర్భంగా షర్మిల తన సోదరుడు జగన్ కి కాకుండా చంద్రబాబు, లోకేష్ కు క్రిస్మస్ కానుకలు (గ్రీటింగ్స్) పంపించడాన్ని ప్రకారం చూస్తే.. జగన్ కు ఆయన కుటుంబ సభ్యుల ఆదరణ ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవా చేశారు.విలేకరుల సమావేశంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పఫూర్ నికుంజ్, బిసి సెల్ నాయకులు దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస లో 14 రోజు కొనసాగిన.అంగన్వాడీ ఉద్యోగులు ధర్నా.



.... తగరపువలస డిసెంబర్ 25 మేజర్ న్యూస్. తగరపువలస లో గల సి ఐ టీ యు ఆఫీస్ దగ్గర అంగన్వాడీ కార్యకర్తలు 14 వ రోజు ధర్నా కొనసాగించారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసారు.ఏ. ఐ. టీ. యూ,సి. ఐ. టీ. యు. ఆధ్వర్యంలో ఈ ధర్నా కు మద్దతు ఇవ్వటం జరిగింది.ఈ సమావేశానికి కే. ఏ. పాల్ ముఖ్య అధితిగా పాలొగొన్నారు.ఏ. ఐ. టీ. యు. నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ అనురాధ మరియు కే. నర్సయ్యమ్మా హాజరు అయ్యారు.

## క్రమశిక్షణ కల్గిన ఉద్యోగులకు బహుమతులు




విశాఖపట్నం మేజర్ న్యూస్, :2011లో భారతీయ టెక్కిలచే స్థాపించబడిన ఎవల్యూటిజ్ కార్ప్, చికాగో లోని ఒక ఐటి కన్సల్టింగ్ కంపెనీ ప్రధాన కార్యాలయం కలిగి ఉందని . దీని భారతీయ కార్యకలాపాలు 2013లో విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయని తర్వాత వివిధ ప్రాంతాల్లో దాని కార్యాలయాలను విస్తరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు ఎవల్యూటిజ్ తన విజయవంతమైన భారతీయ ప్రయాణంలో 10వ సంవత్సరాన్ని విశాఖపట్నంలో జరుపుకుందని అట్టహాసంగా అన్‌మేజ్ 2023 ఈవెంట్‌ను (డిసెంబర్ 22 నుండి 24 వరకు) నిర్వహించిందన్నారు ఎవల్యూటిజ్ ఈ దశబ్దకాలంలో అసాధారణమైన మైలురాళ్ళను సాధించిన సందర్భంగా, కంపెనీకి ప్రశంసనీయమైన ఐదు సంవత్సరాలను అంకితం చేసిన క్రమశిక్షణ కల్గిన ఉద్యోగులకు 15 బ్రాండ్-న్యూ కార్లను,సెలవుతో కూడిన ఉచిత అంతర్జాతీయ టూర్ ప్యాకేజిని అందించిందని తెలిపారు. సరికొత్త టాటా నిక్సన్‌ని అందుకున్నందుకు నేను గర్వపడుతున్నాను అని ఎవల్యూటిజ్ భారత ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ కిరణ్ కుమార్ కడగన అన్నారు.

## తగరపువలస ఆంధ్ర బాపిటిస్ట్ లో ఘనంగా జరిపిన క్రిస్మస్ వేడుకలు..



**తగరపువలస డిసెంబర్ 25 మేజర్‌న్యూస్:**ఈ రోజు తగరపువలస ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి...భీమిలి శాసన సభ్యులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు యేసుక్రీస్తు ఆశీస్సులు ఉండాలని 10..కేజీ లు కేకు ని అందించారు... చర్చ్ లో పాస్టర్ సునీత్ గారు అధ్యక్షులు జాన్ ప్రకాష్ గారు ,,కార్యదర్శి జోసఫ్ జేమ్స్ ,,ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ చల్లగా ఉండాలని ప్రార్దనలు చేసి వైసిపి నాయకులు జిల్లా సెక్రటరీ జీరు వెంకటరెడ్డి, ,యూత్ ప్రెసిడెంట్. అక్కరమాని చినబాబు ,,జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పందిరి విజయ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేశారు...యేసు క్రీస్తు ప్రభువు ఆశీస్సులు పొందారు...

## ప్రారంభానికి ఎదురు చూస్తున్న పద్మనాభం మండల మహిళా మార్ట్



పద్మనాభం,డిసెంబర్24,మేజర్‌న్యూస్: పద్మనాభం మండల కాంప్లెక్స్ ఆవరణలో తహాశీల్దారు కార్యాలయ ఎదురుగా లక్షలాది రూపాయలతో నిర్మించిన మహిళా మార్ట్ ప్రారంభానికి ఎదురు చూస్తుంది. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే ఈ మహిళా మార్ట్ నిర్మాణం ఆలస్యమైంది.దీనితో శంఖుస్థాపన చేసిన ఆనందపురం మండల మహిళా మార్ట్ ప్రారంభమై మూడు నెలలు కావస్తుంది. అయితే మండలంలో 22 గ్రామ పంచాయతీలలో ఉన్న 1426 డ్వాక్రా గ్రూపులకు చెందిన 14,500మంది సభ్యులలో ఒక్కొక్క సభ్యరాలు నుండి 460 రూపాయలు వసూలు చేసిన నిధులు సుమారు 35లక్షల రూపాయలతో ఈ మహిళామార్ట్ ను నిర్మించారు. అయితే దీని నిర్మాణం పూర్తయింది.దీనికి 15 మంది డ్వాక్రా సభ్యులతో సంఘం కూడా ఏర్పాటు చేశారని ఎపిఎం ప్రభాకర్ చెప్పారు. అలాగే ఈ మార్ట్ లో షాపులు నిర్వాహణకు అవసరమైన సామాగ్రని కూడా ఏర్పాటు చేసారు. అధికారులు, పాలకులు స్పందించి ఈ మహిళా మార్ట్ ను త్వరలో ప్రారంభించాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నరు.

## ఘనంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 22వ వార్షికోత్సవం



భీమునిపట్నం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, భీమిలి శాఖ 22వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురువర్యులు డాక్టర్ ఉమర్ ఆలీషా వారు తమ అనుగ్రహ భాషణంలో 84 లక్షల జీవరాసులను క్షాళనము చేసుకుని వచ్చినది మానవజన్మ.ఈ జన్మలో సద్గురు ప్రసాదించిన మార్గంలో ప్రయాణించి, వారు తెలియజేసిన జ్ఞానాన్ని పొంది తరించినప్పుడు మోక్షాన్ని పొందవచ్చు అన్నారు. ఈ పీఠం యొక్క తత్వం ఆధ్యాత్మిక సేవ, సామాజిక సేవను తెలియచేస్తుంది. ఆధ్యాత్మిక సేవ, సామాజిక సేవ అను రెండు నేత్రాలతో చూసినట్లయితే మానవత్వానికి పరిపూర్ణత ఏర్పడుతుంది. అప్పుడు జీవాత్మ పరమాత్మగా మారుతుంది అన్నారు. అలా మారాలి అంటే త్రయీ సాధన చేయాలి అన్నారు. పంచభూతాల అద్భుతమైన శక్తియే సృష్టి యొక్క నిర్మాణము. 84 లక్షల జీవరాసుల అనంతరం తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ఉన్నతమైన జన్మ మానవ జన్మ. అందువల్ల తల్లితండ్రులు ప్రథములు. రెండో వారు ఆచార్యులు. మూడో వారు గురువులు. గురువులు జీవన తత్వాన్ని, ఆధ్యాత్మిక తత్వాన్ని తెలియజేయువారు అని డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువర్యులు సభని ఉద్దేశించి ప్రసంగించారు. క్రిస్మస్ పండుగ మరియు దత్త జయంతి పండుగ సందర్భంగా పాదుకా పూజా మరియు గురువర్యుల పాదపూజా కార్యక్రమమును అశేషంగా భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల సహకారంతో 42 మంది వృద్ధులు ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం, అరకేజీ కందిపప్పు, అరకేజీ నూనె, అరకేజి చింతపండు, పావు కేజీ ఎండు మిర్చి మరియు దుప్పటి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువు యొక్క ప్రాముఖ్యతను వక్తులు ప్రసంగించారు. ఎన్. టి.వి వర్మ ఈ సభను నిర్వహించారు.ఈ ఉత్సవంలో ట్రస్ట్ సభ్యులు డి. వి. నారాయణ రావు, డా. ఆనంద్, ఎన్. కృష్ణ, డి. జైరావు, ఉమాశంకర్, వివిధ జిల్లా నుండి అశేష జనవాహిని హాజరయ్యారు. అనంతరం నూతన సంవత్సర పాకెట్ క్యాలెండర్ ను గురువర్యులు ఆవిష్కరించారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ దోమాడ సుందర్ రావు దంపతులకు ఘన సన్మానం



పాయకరావుపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్.శ్రీ సద్గురు త్యాగరాజు వెల్ఫేర్ అసోసియేషన్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దోమాడ సుందర్ రావు దంపతులను పూల దండలు,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఉద్యోగుల ప్రెసిడెంట్ నరసింహామూర్తి,వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి,రాష్ట్ర సమన్వయ కర్త పాతూరి సత్యకృష్ణ వేణుగోపాలరావు, గోవింద్,డి.సుబ్రహ్మణ్యం,జోగారావు,లోవరాజు, మల్లికార్జునరావు,అమ్మాజి,రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

## 14వ రోజు కొనసాగుతున్న దీక్షలు, ర్యాలీలు

అచ్యుతాపురం డిసెంబర్ 25 మేజర్ న్యూస్..అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 11వ రోజు అచ్చుతాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నుంచి రాలిగా స్టేట్ బ్యాంక్ నీళ్ళు జంక్షన్ వద్ద రాస్తారో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఎలమంచిలి ప్రాజెక్ట్ అధ్యక్షులు బి జయ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి అమలు కోసం పిల్లలు ,గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత 10 రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు నిరవధిక సమ్మె చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదు శాంతియుతంగా దశలవారీ అ%శీ%దోళన చేసిన ప్రభుత్వ స్పందించలేదు తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులో దిగి అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తెలంగాణ కంటే వెయ్యి అదనంగా ఇస్తామని అమలు చేయలేదు సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు అంగనవాడి యూనియన్ నాయకులు ఎన్ వరలక్ష్మి పి నారాయణమ్మ జి జయలక్ష్మి ఆర్ వెంకటలక్ష్మి వి వరలక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు.



## నునపర్తికి చేరిన అయోధ్య రాముని అక్షింతలు



**అచ్యుతాపురం, డిసెంబర్ 25 మేజర్ న్యూస్**..అయోధ్య నుంచి వచ్చిన రామ స్పర్శిత అక్షింతలు నునపర్తి రామాలయానికి చేర్చడం జరిగింది. ఈరోజు నుండి 31వ తేదీ వరకు ఉదయం సాయంత్రం మంత్రోచ్చారణతో పూజ జరిపిస్తూ శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ చివరి రోజు అక్షింతలను వృద్ధిచేసి గ్రామంలో హనుమాన్ జండాలతో ఊరేగించి ,జనవరి 1 వ తేదీన నుండి 7 వ తేదీ లోపు ప్రతి ఇంటికి అక్షింతలు, రామమందిరం ఫోటో ,కరపత్రం అందించడం జరుగుతుందని అయోధ్య తీర్ధక్షేత్ర యొక్క గ్రామ ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేసారు.అలాగే ప్రతీ ఇంటి దగ్గర కూడా జనవరి 22 వ తేదీ వరకూ ఉదయం సాయంత్రం కూడా పూజ చేసి రామనామం చెప్పాలి. 22 వ తేదీన ఆ అక్షింతలు ను ప్రతి ఒక్కరూ తలపై వేసుకోవాలి.రామాలయంలో భజనలు చేసి ఎల్ ఇ డి స్క్రీన్ పై అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట వీక్షంచాలి.సాయంత్రం ప్రతీ ఇంటి దగ్గర 5 దీపాలు వెలిగించాలని ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేశారు.ఆర్ ఎస్ ఎస్ జంపన సతీస్ రాజు ,రెడ్డి చినబాబు ,"సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, చీపురుపల్లి దేముడు,బిళ్ళపాటి రాము,కందుల సుబ్రహ్మణ్యం,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరట్లకోట ఎ ఎం బి చర్చిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



పాయకరావుపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్.మండలంలోని అరట్లకోట ఎఎంబి చర్చిలో సోమవారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి.పెద్ద సంఖ్యలో సంఘ విశ్వాసులు ఆలయానికి విచ్చేసి యేసు క్రీస్తుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.క్రిస్టమస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.యువతీ, యువకులు క్రిస్టమస్ గీతాలు ఆలపించారు.సండే స్కూలు విధ్యార్థులు,యూత్ సభ్యులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.యువకులు బాణా సంచా కాల్చి సందడి చేశారు.గ్రామంలోని పలు వీధుల్లో కేరల్స్ తిరిగారు.సంఘ విశ్వాసులు కొత్త వస్త్రాలు ధరించారు.తమ గృహాలలో పిండి వంటలు తయారు చేసుకున్నారు.చర్చి బిషప్ కె.సుధాకర్ రాజు వాక్య సందేశాన్ని అందజేశారు.యేసు క్రీస్తు జన్మదినం యొక్క ప్రాముఖ్యత,ఆవశ్యకతను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,పెద్ద సంఖ్యలో సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు



అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంగణంలో సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సుమారు రెండు వందల మందికి పైగా రోగులకు, బాలింతలకు వివిధ రకాల ఫ్రూట్స్, బ్రెడ్, గ్లూకోస్ అందించడం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ హిమశేఖర్ విద్యాసంస్థల చైర్మన్ కె. పరమేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షులు పి.సురేష్ ని , సంఘ సభ్యులను ఆయన అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవ భావం కలిగి ఉండటం చాలా అవసరం అని పేర్కొన్నారు.సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో జరగాలని ఆశిస్తున్నం అని తెలిపారు. ఈ సందర్భంగా సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం తరుపున ఇబ్బందుల్లో వున్న వారికి సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు కె. గోపి కృష్ణ, నాగశివ, శేషు, పూర్ణ, మళ్ల సాయి, జగన్, భాగ్యలక్ష్మి, రాధా,రమేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన మండపం, లాడ్జ్ను ప్రారంబించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



**అచ్యుతాపురం, డిసెంబర్ 25, మేజర్న్యూస్**:సోమవారం అచ్చుతాపురం మండలం ఇరువాడ సర్పంచ్ సతీష్ ఇరువాడ జంక్షన్ నందు నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం లాడ్జను శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ లియు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభోత్సవం చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మరియు అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ బొడ్డేడ ప్రసాద్ మరియు ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమా కుమారి మరియు అచ్చుతాపురం, మునగపాక, రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## అనకాపల్లిలో జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. తొలుత ఈ ఆటల పోటీలను ఎస్.డి గ్రూప్స్ అధినేత కాంగ్రెగుల శ్రీరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ ఆదారి రవిబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆటల పోటీలను నాలుగు విభాగాలుగా అంగవైకల్యం, అందులు, బదిరులు, మానసిక దివ్యాంగులు విభజించారు. వారికి ట్రై సైకిల్ రేస్, బ్యాటరీ ట్రై సైకిల్ రేస్, రన్నింగ్, జావ్లీన్ త్రో, డిస్క్ త్రో, షాట్ పుట్, క్యారమ్స్, చెస్, సింగింగ్ నిర్వహించారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్.పి బి.విజయభాస్కర్ , ఎస్.డి గ్రూప్స్ అధినేత కాంగ్రెగుల శ్రీరామ్ , జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సహాయ సంచాలకులు, అసిస్టెంట్ డైరెక్టర్ జి.వి.బి జగదీష్ చేతుల మీదుగా ఆటల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ సంఘ ప్రతినిధి పి.వీరుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలు వినూత్న ప్రదర్శన



ఎస్ రాయవరం మేజర్ న్యూస్ అంగన్వాడీ లు నిరసనలో భాగంగా 14వ రోజు తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం వంటి కాలుపై వినూత్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ లు వరలక్ష్మి. సత్యవతి రామలక్ష్మి. పద్మ. వర. రత్నం తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పాయకరావుపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్:పాయకరావుపేట మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో ఉన్న ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ ప్రేమదాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.అనేక వందల మంది వచ్చి క్రిస్మస్ సందేశం విన్నారు.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ జనరల్ సెక్రటరీ జగత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ద్వారా మినిస్ట్రీ నాయకురాలు లిల్లి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పాయకరావుపేట మండలం నుంచి వచ్చిన 13 మంది నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులు మరియు బియ్యం మూటలు ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా పాయకరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని 4గురు నిరుపేదలకు ప్రతినెలా ట్రస్ట్ ద్వారా 2000 ఆర్థిక సహాయం డైరెక్టుగా వాళ్ళ బ్యాంకు అకౌంట్ కి వేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రేమ్ కుమార్,పాస్టర్ ప్రశాంత్,పాస్టర్ అభిషేక్,పాస్టర్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం డిసెంబర్ 25 మేజర్ న్యూస్:మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారి వాజ్ పేయి జయంతి ని పురస్కరించుకుని ఇరువాడ గ్రామంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది.సేవా సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇరువాడ గ్రామంలో పార్టీ జెండా దిమ్మను నూతనంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జె వి యస్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు డి.సంజీవరావు, గండి నమోబాబు చేతుల మీదుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పరవాడ మండల అధ్యక్షులు పిల్లా సతీష్ , ఉపాధ్యక్షులు వీరు నాయుడు , మండల ప్రధాన కార్యదర్శి లోవరాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చిరుకు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్మికుల ఆందోళన.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె మండలంలో కొనసాగుతుంది. ఇన్ని రోజులు బట్టి పలు రకాలుగా వినూత్న రీతిలో కార్మికులు ఆందోళన చేపడుతున్నారు. సోమవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ రోడ్డు జంక్షన్ వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే కొండమ్మ, కే సత్యవతి, అంగన్వాడి కార్మికులు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి లోని క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆంధ్రా బాప్టిస్టు చర్చి, సెయింట్ పాల్ కేథలిక్ చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు.ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం తుమ్మపాలలో పాస్టర్ కొత్తపల్లి జయరాజు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని పేదలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా చర్చిలో చీరులు పంపిణీ చేసిన మాజీ డీసీసీబీ చైర్మన్ యు సుకుమార్ వర్మ



అచ్యుతాపురం డిసెంబర్ 25 మేజర్ న్యూస్.. సోమవారం క్రిస్మస్ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) రాంబిల్లి మండలం కొత్తపేట గ్రామంలో చర్చ్ ప్రార్ధనలలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఎమ్మెల్యే మరియు తేజ వారి సొంత నిధులతో క్రిస్టియన్ సోదరీమణులకు కానుకలుగా చీరలు అందజేయడమైనది ఈ సమావేశంలో తేజ మాట్లాడుతూసాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమా గుణం వంటి సందేశాలతో విశ్వ మానవాళికి దారి చూపిన కరుణామయుడు జీసస్ పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చర్చి ఫాదర్ తేజ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కేక్ కట్ చేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు



దేవరాపల్లి, డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ కార్యకర్తలు సీఎం జగన్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి నిరసన చేపట్టారు. కనీస వేతనం 26,000, గ్రాట్యూటీ అమలు చేయాలని పలు డిమాండ్ల సాధన కోసం రెండు వారాలుగా చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు దశల వారి ఉద్యమం చేపడుతామని అంగన్వాడి కార్యకర్తలు ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్షలకు సిపిఎం,సిఐటియు నాయకులు మద్దతు పలికారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోతే ఈనెల 31 తర్వాత ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు జి.వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ, కోమలి, జయ,చెల్లయ్యమ్మా, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గవరపాలెం లో మహిళలకు ముగ్గుల పోటీలు



అనకాపల్లి, మజర న్యూస్:అనకాపల్లి గవరపాలంలోని గంగిరాపిచట్టు ప్రాంగణంలో శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల విజేతలైన మహిళలకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు,ఎస్ డి గ్రూప్ అధినేత కాంగ్రెగుల శ్రీరామ్ బహుమతులు అందజేశారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఎస్ డి గ్రూప్ అధినేత కాంగ్రెగుల శ్రీరామ్, మద్దాల శ్రీను,కే సుబ్బు, కే.వెంకట, బీ.వర, వి.మహేష్, ఎం గోపి, బి.ఆది, ఎం సుబ్బు, పి.యుగంధర్, కే.సాంబ, బి.గంగాధర్, డి.కుమార్, కే శంకర్రావు, ఎం.నగేష్, అధికసంఖ్యలో శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్సి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దేవరాపల్లి, డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) : ఏసుక్రీస్తు దీవనలతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. నిస్సి మినిస్ట్రీస్, సీయోను ప్రార్ధన మందిరం కాశీపురంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవ బిషప్ టైటస్ గొర్లె, గ్రేస్ టైటస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.విశిష్ట అతిథులుగా నిర్మల్ కుమార్( కిరణ్) రిజర్వ్ అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (విశాఖపట్నం) దీవెనమ్మ దంపతులు కొంతమంది వృద్ధులకు, వితంతువులకు, చిన్న పిల్లలకు క్రిస్మస్ బహుమతులు అందజేశారు .ఈ సందర్భంగా స్థానిక సంఘ సభ్యులు డిప్యూటీ సీఎం బూడిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాశీపురం గ్రామ పెద్దలు సిహెచ్ .చంద్ర మోహన్ , దాసరి గోపి, ఆదిరెడ్డి అక్కునాయుడు , దాసరి మంగు నాయుడు, సీయోను ప్రార్ధన మందిరం సభ్యులు రాజు, ప్రకాష్ , ఉదయ్ ,భాను అర్జీ ఇస్సాకు, ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చర్చిలో క్రిస్మస్ వేడుకలు



అచ్యుతాపురం డిసెంబర్ 25 మేజర్న్యూస్:మండలంలో వివిధ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అచ్యుతాపురం ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం, ఫిలదెల్పి యా చర్చిలో ఉదయం నుంచి క్రిస్మస్ ప్రార్ధనలుప్రారంభమయ్యాయి. సాంప్రదాయ వస్త్రాలను దర్శించి పిల్లలు, పెద్దవారు క్రిస్మస్ శుభాకాంక్షలుతో సందడి చేశారు. ప్రార్థన మందిరం రంగురంగుల విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేశారు. ఒకరిని మరొకరు అప్యాయంగా పలకరించుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పకున్నారు. క్రీస్తు జననం గురించి పాస్టర్ అలుగు జోసఫ్ సంజయ్ శ్యామ్ కుమార్, బోధన చేశారు. క్రీస్తు మానవాళికోసం జన్మించిన విధానం, చూపిన ప్రేమమార్గాలను పాస్టర్లు వివరించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రేమవింధులు ఏర్పాటు చేశారు. ప్రార్ధనా మందిరంలో చిన్నారులు, యువతులు చేసిన నృత్యాలు, క్రీస్తు జననంపై చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కొవ్వొత్తి వెలిగించి క్రీస్తును ఆరాధించారు. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా మందికి డ్రెస్సులు, చీరలు పాస్టర్ సుజాతమ్మ పంపిణీ చేశారు.

## భీమిలి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న అవంతి

భీమునిపట్నం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : స్థానిక జీవీఎంసీ 3వ వార్డులో వున్న ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు , మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. చర్చ్ ఫాదర్ అధర్ల కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ కుల పెద్దలు, వైస్సార్సీపీ నాయకులు జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపల్లి నర్సింగరావు, కొప్పల ప్రభావతి, మాజీ కౌన్సిలర్స్ మైలపల్లి లక్ష్మణ రావు, కదిరి ఎల్లాజీ, రంగా, బాకి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా వాజపేయి జయంతి కార్యక్రమం

అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి రింగ్ రోడ్డు లోని మాజీ ప్రదాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాజపేయి సుపరిపాలన దినోత్సవం సందర్భంగా అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిదిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి, పోర్టుల అనుసంధానం వాజపేయి ఆలోచనలేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి సత్యనారాయణ , కొణతాల రాజాబాబు , కోలపర్తి శ్రీనివాసరావు, ఉడా రమేష్ , ఎ. కొండబాబు మాష్టారు , గంగుపాం నాగేశ్వరరావు ,కశిరెడ్డి శ్రీను, వి.నర్సింగ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భారీ స్పందన

**ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు జిల్లా లో 546 దరఖాస్తులు**

**జిల్లా స్థాయి ఇళ్ల స్థలాల మంజూరు కమిటి ఏర్పాటు**

**2024 జనవరి 6 తో ముగియనున్న ఆన్ లైన్ గడువు**

**నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలనిజర్నలిస్టులకు సూచన.**

**జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున**

విశాఖపట్నం, డిసెంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం గత నెల 23న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా విశాఖ జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 546 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 6 తో గడువు ముగుస్తున్నందున, అర్హులైన జర్నలిస్టులందరూ అన్ లైన్ ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నింటిని జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం జిల్లా స్థాయి కమిటికి సమర్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు అయిందని, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు (1) కె. రాఘవేంద్ర రెడ్డి, బ్యూరో చీఫ్, సాక్షి (2) వి.కమలాకర రావు, స్పెషల్ కరస్పాండెంట్, ది హిందు (3) ఎన్. రవిచంద్ర, బ్యూరో చీఫ్, ఎన్ టీవీ సభ్యులుగా జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. కమిటి వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## క్రెడాయ్ విశాఖపట్నం ఎక్స్‌పో ముగిసింది




విశాఖపట్నం, డిసెంబర్ 25: ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు వాణిజ్యం మరియు ఐటీ శాఖల మంత్రి శ్రీ జి. అమర్‌నాథ్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇళ్లను అందించడంలో క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ సభ్యుల కృషిని ప్రశంసించారు. విశాఖపట్నం వృద్ధికి పుష్కలంగా అవకాశం కల్పిస్తోందని, ఇది భవిష్యత్తుకు ఆశాకిరణమని అన్నారు. నగరం అన్ని రంగాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. "బి.ఆర్. రాజు స్మారక అవార్డు" ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఆర్కిటెక్చర్‌లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు అందించబడింది వారు సలాది సౌమ్య (1వ సంవత్సరం), సోవిత్ ఖడ్కా (2వ సంవత్సరం), బత్తుల జగదీష్ రెడ్డి (3వ సంవత్సరం). అవార్డులు అందజేశారు అంతకుముందు విశాఖ విజన్ (బులెటిన్), అసోసియేషన్ యొక్క ద్విపత్రికను %ఎజజ×% చాప్టర్ వైజాగ్‌కి చెందిన శ్రీ సుదర్శన్ స్వామి విడుదల చేశారు. కార్యక్రమానికి అధ్యక్షులు శ్రీ ధర్మేందర్ వరద అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు, శ్రీ కె.ఎస్.ఆర్.కె. రాజు ఛైర్మన్ మరియు శ్రీ %ఎ%. శ్రీను గౌరవనీయులు. ప్రతిష్టాత్మకమైన వార్షిక కార్యక్రమాన్ని గ్రాండ్‌గా విజయవంతం చేసినందుకు పాల్గొన్న వారందరికీ ఎక్స్‌పో కార్యదర్శి మరియు కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు ఎగ్జిబిటర్లకు జ్ఞాపికలను అందజేశారు. లక్కీ డ్రాలో లక్కీ విజేతలకు 5 గ్రాముల బంగారు నాణేలను బహుకరించారు. చాప్టర్ జాయింట్ సెక్రటరీ శ్రీ కె. శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపా

## 9వ వార్డు, పల్లవారి వీధి
## కుర్వమార్కెట్ ప్రాంతంలో గడప గడపకు వైసీపీ



విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ :ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారు ఆదేశాల మేరకు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో సోమావారం ఉదయం 39వ వార్డు పరిధి పల్లవారి వీధి మరియు కుర్వమార్కెట్ ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించారు. గడప గడపకు వెళ్లి... సమస్యలను తెలుసుకోవడంతో పాటు స్థానిక ప్రజలకు జగనన్న అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె శిబిరంలో క్రిస్మస్ వేడుకలు

**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అంగన్వాడిల సమ్మె 14వ రోజుకు చేరుకున్న నేప ధ్యంలో సోమవారం మండల కేంద్రంలోని సమ్మె శిబిరం వద్ద క్రిస్టమస్ కేక్ కటింగ్ చేసి యేసు ప్రభువు జగనన్న మన సు మార్చాలని నినాదా లు చేశారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడు తూ అంగన్వా డీల సమ్మెపట్ల రాష్ట్రప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైన విధానంకాదన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను అమలు చేయమని అంగన్వాడీలు అడు గుతున్నారు తప్ప గొంతెమ్మ కోరికలు కోరలేదని తెలిపా రు.ప్రభుత్వం అంగన్వాడీలు పట్ల దుష్ప్రచా రాన్ని మాని వెంటనే అంగన్వాడీల న్యాయ మైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించ కపోతే ఈసమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈనిరసన కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండలనాయకులు ఎం సావి త్రి ,కృష్ణవేణి,పద్మ, హైమా వతి,లక్ష్మి ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వార మానసిక ఉల్లాసం పెంపొందుతుంది




**అక్కయ్యపాలెం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మీడియా సమావేశంలో మాట్లాడిన కె.కె రాజు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్న నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవనుందని అన్నారు. దేశ చరిత్రలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఆటలు నిర్వహించడం అనేది ఇదే మొదటిసారి అని అన్నారు.ఈ ఆడుదాం ఆంధ్రకు ఇప్పటివరకు సుమారు కోటి 40 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దీని ద్వారా గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి యువతలో ఉన్న నైపుణ్యాన్ని తీసేందుకు పురుషులు మహిళల విభాగాలలో ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.యువత తప్పుదోవ పట్టకుండా ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించటమే కాకుండా మనిషిలో సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పొల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల దృష్టి మళ్ళించెందుకే టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు..నగరంలో ఉన్న పలు వ్యాపారస్తులను,బిల్డర్లను బెదిరించి ప్రజల దృష్టి మళ్ళించే విధంగా అయ్యన్నపాత్రుడు మరియు ఇతర టిడిపి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ క్రమంలో మూడు రాజధానులు ప్రతిపాదన తీసుకొచ్చి విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా చేస్తుండడం ద్వార ప్రభుత్వం పైన మంచి సానుకూల దృక్పథం ఉందని అన్నారు. ఇటువంటి తరుణంలో ప్రజల దృష్టి మళ్లించెందుకు స్థానిక వ్యాపారస్తులను బిల్డర్లను బెదిరించి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. లోకేష్ చేసిన పాదయాత్ర అట్టర్ ప్లాప్ కావడంతో విశాఖ ప్రజల దృష్టి మళ్ళించెందు ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## కాపుల ఆత్మాభిమానాన్ని టీడీపీకి తాకట్టు పెట్టిన కాపుల ద్రోహి పవన్ కళ్యాణ్

**అక్కయ్యపాలెం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం హయాంలో తెలుగుదేశం పార్టీ కాపులకు ఎంతో అన్యాయం చేసిందని అటువంటి పార్టీకి మద్దతు పలికి కాపుల ఆత్మ అభిమానాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి తాకట్టు పెట్టారని వైసీపీ కాపు నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో వైసిపి కాపు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు మాట్లాడారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుని కాపు నాయకులు కలవాలంటే అపాయింట్మెంట్ కూడా ఇచ్చేవారు కాదని అలాంటి పార్టీకి మద్దతు పలుకుతూ కాపులకు పవన్ కళ్యాణ్ అన్యాయం చేశారని కాబట్టి వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన మద్దతుతో పోటీ చేసిన ప్రతి ఒక్కరిని ఓడించి ముఖ్యమంత్రి




జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని కొనసాగించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్, సమ్మిట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## గందవరం అనంతవరం గ్రామాల మధ్య అలోపాలో గెడ్డపై కల్వర్టు నిర్మించండి

### నాలుగు ఏళ్ల నుండి నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
### అవస్థలు పడుతున్న ప్రజలు



పద్మనాభం,డిసెంబర్25,మేజర్ న్యూస్ : మండలంలో గందవరం, అనంతవరం గ్రామాల మధ్య ఉన్న అలోపోలో గెడ్డపై కల్వర్టు నిర్మించండి మహాప్రభో అని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. అయితే ఈగడ్డపై గతంలో నిర్మించిన కల్వర్టు నాలుగు సంవత్సరాల క్రితం గెడ్డ ప్రవాహానికి కొట్టుకుపోయింది.దీంతో అప్పటి నుండి నేటి వరకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే నాలుగు ఏళ్ల క్రితం భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కొట్టకుపోయిన కల్వర్టును చూసి ఏడాది లోపు నూతన కల్వర్టును నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నేటివరకు దీనికి మోక్షం కలగలేదు.గందవరం సర్పంచ్ మురళీ, ఎంపిటీసి రమణరాజు, నాయకులు స్వామినాయుడు, గోవింద చాలాసార్లు ఈ కల్వర్టు గురించి ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు.అయినా దీని నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే వాహనదారులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఇంక అంతే సంగతులు. రాత్రి సమయంలో వాహనదారులు భయాంధళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ,పాలకులు స్పందించి ఈ కల్వర్టును నిర్మించాలని ప్రజలు బలంగా కోరుతున్నారు.

## భారతదేశ అభివృద్ధికి ప్రతి భారతీయుడు చేయూతనివ్వాలి

### బిజెపి రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.

పద్మనాభం,డిసెంబర్25, మేజర్ న్యూస్ : భారతదేశ అభివృద్ధికి ప్రధాని మోదీ సంకల్పించిన వికసిత్ భారత అనే కార్యక్రమానికి ప్రతి భారతీయుడు చేయూతనివ్వాలని రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్. నర్సింహరావు అన్నారు. గందవరం గ్రామ సచివాలయం వద్ద సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన వికసిత్ బారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గని మాట్లాడారు. పధాని మోదీ అమలు చేసిన పలు పథకాలు ఇప్పటికే చాలా మందికి అందాయని, ఇంకా మిగిలివారికి ఆయా పథకాలు అందజేయడమే ఈ సంకల్ప యాత్ర ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలుకు వేరువయ్యాయా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకన్నారు. అలాగే ప్రధాని మోదీ అమలు చేసిన పథకాలు పేద ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం చేసిన అధికారులను సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళీరాజు. ఎంపిటీసీ రమణరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రవీఇంద్రబాబు,



భీమిలి కన్వీనరు రామానాయుడు, మండల బిజెపి అధ్యక్షుడు శ్రీను, వైసీపీ నాయకులు నెలివాడ స్వామినాయుడు, పీలా గోవింద్ ,అధికారులు పాల్గొన్నారు.

## క్రీస్తు జన్మదినం - సర్వలోకానికి రక్షణ మొక్షం అంటున్న అవంతి.



తగరపువలస డిసెంబర్ 25 మేజర్ న్యూస్....భీమిలి నియోజకవర్గం - 1వ వార్డు (ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి) - 25-12-2023 - సోమ వారంక్రీస్తు జన్మదినం సందర్భంగా తగరపువలస లో ఉన్న ఆంధ్రా బాప్టిస్ట్ మందిరం దైవ సేవకులు ఆహ్వానం మేరకు ఈరోజు క్రిస్టమస్ వేడుకలు లో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గోవడం జరిగింది.వేడుకల్లో భాగంగా అవంతి కేకు కటింగ్ చేసి క్రైస్తవ సోదరీ సోదరులు కు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అవంతి శ్రీనివాసరావు గారి తో పాటు పాల్గొన్న విశాఖ జిల్లా పశుగణాబివృద్ధి ఛైర్మన్ గాడు వెంకటప్పుడు - భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు వైస్ యంపిపి బోని బంగారు నాయుడు సంఘ విశ్వాసులకు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకు ఎంత మధురంగా ఉంటుందో మీ ఆత్మీయ జీవితాలు మీ మానవ సమాజం కుటుంబ జీవితాలు అంతకంటే మధురంగా ఆ ఏసుక్రీస్తు కృప వలన ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అవంతి మాట్లాడుతూ ఇతరులు కోసం ప్రాణం త్యాగం చేయడం నరమాత్రులకు సాధ్యం కాదని అది కేవలం ఏసుక్రీస్తు చేసి చూపడం ఆయనలో ఉన్న ప్రేమ దయ జాలి కరుణకు మూలం అని,నా చిన్ననాటి విద్యాభ్యాసం లో నాకు క్రైస్తవ స్నేహితులు ఉండేవారని వారితో పాటు అప్పుడప్పుడు చర్చి కి వెళ్ళి క్రీస్తు బోధనలు వినేవాడినని,ఏ మతమైనా ఏ దేవుడైనా మంచినే ప్రబోధం చేస్తుందని,మనుష్యులు మధ్య ఈ భేదాలు గాని దైవత్వం అనేది ఓ పవిత్రం అని, ఈరోజు క్రిస్టమస్ వేడుకలు లో పాల్గొని దైవనామస్మరణ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అనుభూతి నిత్యం అనుభవించే మీరు ధన్యులు అని మాట్లాడారుఈ క్రిస్టమస్ వేడుకలు లో - చర్చి దైవ సేవకులు విశ్వాసులు - విశాఖ జిల్లా పశుగణాబివృద్ధి ఛైర్మన్ గాడు వెంకటప్పుడు - భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు వైస్ యంపిపి బోని బంగారు నాయుడు - 1వ వార్డు వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారులి

## సంక్రాంతి కి ముందే రాష్టంలో ఆడదాం ఆంధ్ర పెద్ద పండుగ

### ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ




రావికమతం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ : న్యూ ఇయర్, సంక్రాంతి పండగలకు ముందే రాష్ట్రంలో అతిపెద్ద పండగ ఆడుదాం ఆంధ్రా క్రీడ మహోత్సవాన్ని మంగళవారం గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. సోమవారం ఆయన రావికమతంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శారీరక శ్రమ లేకపోవడం వలన అనేక రుగ్మతలకు కారణం అవుతున్నాయని గుర్తించిన ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు . మరొకవైపు ప్రోత్సాహం లేక గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు మరుగున పడుతున్నారని కూడా గుర్తించి ఈ కార్యక్రమాన్ని సంక్రాంతికి ముందే వచ్చే పెద్ద ఉత్సవంగా నిర్వహించాలని తల చేరన్నారు దీనిలోభంగా చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 25 వేల మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనుటకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారనీ చెప్పారు మంగళవారం చోడవరం జూనియర్ కాలేజీ గ్రౌండ్లో చోడవరం మండలానికి సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటిలను తాను ప్రారంభిస్తానని వివరించారు . జనవరి 9 వరకువరకు సచివాలయ పరిధిలో క్రికెట్ వాలీబాల్ కోకో కబాడీ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు . వీటిలో గెలిచిన వారు జనవరి 10 నుంచి 23వ తేదీ వరకు మండల స్థాయిలో ను క్రీడ పోటీలు లో పాల్గొంటారన్నారు .

ఈ స్థాయిలో గెలిచిన వారికి జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గం స్థాయిలోనూ 31 నుండి ఫిబ్రవరి ఐదు వరకు జిల్లాస్థాయిలోను ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు పండగ వాతావరణం లో కొనసాగుతాయని విప్ తెలిపారు ఇటువంటి పోటీలు దేశంలో రాష్ట్రంలోనే నిర్వహిస్తున్నామన్నారు ఈ ఆటల పోటీలలో రాష్ట్రస్థాయిలో గెలిచిన క్రీడాకారులకు 12 కోట్ల రూపాయల విలువైన ప్రైజ్ మనీ అందించనున్నామని చెప్పారు అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ మొదటిది కాగా ఆరోగ్యములో ముందంజలో ఉండేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష ఆటల్లో ముందంజలో ఉండేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టామని ధర్మ శ్రీ తెలిపారు.

## తానా ఎన్నికలలో లావు అంజయ్య చౌదరి సంపూర్ణ మద్దతు టీం కొడాలికే



విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్ :రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ నలుమూలల ఉన్న తెలుగు వారికి తన సేవా కార్యక్రమాలతో పరిచయం అక్కరలేని వ్యక్తి, తాజా మాజీ తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు . డిసెంబర్ 26 న జరుగనున్న తానా ఎన్నికలలో తన సంపూర్ణ మద్దతు నరేన్ కొడాలి ప్యానెల్ కి ఆయన తెలిపారు.అంతే కాకుండా గత నాలుగు వారాలుగా అమెరికా లో పలు ముఖ్య పట్టణాలలో సుడిగాలి పర్యటన చేసి నరేన్ కొడాలి ప్యానెల్ కి ప్రచారం చేసారు. తానా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చేసిన కొన్ని వందల కార్యక్రమాలలో అంజయ్య చౌదరితో భాగస్వామ్యులు ఐన చాలా మంది సభ్యులు ఇప్పుడు నరేన్ కొడాలి ప్యానెల్ లో పోటీ చేస్తున్నారు.వ్యక్తుల ప్రయోజనాలు కన్నా సంస్థ ప్రయోజనాలు ముఖ్యం అని భావించే అంజయ్య చౌదరి లావు అందుకనుగుణంగా పనిచేసే వారికి మద్దతు తెలపవలసిన అవసరం ఎంతైనా వుంది అని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్టాకరమైన తానా సంస్థ మరింత ముందుకు తీసుకు వెళ్లి అమెరికా, కెనడా మరియు ఇండియా లో తెలుగు వారికి మరింత సేవలు అందించటానికి నరేన్ కొడాలి ప్యానెల్ ని అత్యంత మెజారిటీ తో గెలిపించవలసింది గా అభ్యర్థిస్తూ పిలుపునిచ్చారు .

## శాసకు వెంకటరమణ ఆధ్వర్యంలో
## గిరిజనులకు దుస్తులు పంపిణీ



మలియాపుట్టి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్: మీడియా పుట్టి మండలం భరణికోట గ్రామపంచాయతీ పరిధిలో గల కాటమ వీధి గ్రామంలో సోమవారం కాటమ కోటిలింగేశ్వర మహాశివాలయం ప్రాంగణంలో గిరిజన గ్రామాలైన కాట మ వీధి, జన్ని వీధి, జకర వీధి, భరణికోట కాలనీ, బాలేరు, కుయ్యేర, బంజీరు, మర గ్రామాలలో నివసిస్తున్న వయోవృద్ధులకు విజయనగరం జిల్లా పొనుగుట వలస గ్రామ విశ్రాంతి వ్యవసాయ సహాయ సంచాలకులు శేసాకు వెంకటరమణ తల్లితండ్రుల జ్ఞాపకార్థం మారుమూల గిరిజన గ్రామాలలో సుమారుగా 100 మందికి కుటుంబాలకు ఉచితంగా దుప్పట్లు, చీరలు, పంచలు, తువాళ్ళు, మరి యు యువతకు టీ షర్టు పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన చుట్టుపక్కల గిరిజనులకు చిన్ననాటి స్నేహితులు బమ్మిడి చక్రపాణి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంపోలు లావ ణ్య, బమ్మిడి మన్మధ, చిన్నారి కృష్ణారావు తదితరులు హాజరయ్యారు. ఇటువంటి కార్యక్రమం తమ గ్రామంలో ఇదే మొదటి సారి జరిగిందని గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

## డిజిటల్ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

**- 8వ తరగతి విద్యార్థుల కుట్యాబులు పంపిణీ**

**- ట్యాబుల్లో విలువైన బైజ్యూస్ కంటెంట్**



**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ విద్యపై ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి ప్రత్యేకదృష్టిసారించి ప్రభుత్వపాఠశాలలను దశలవా రీగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేప ట్టారు. కంప్యూ టర్ విద్య కేవలం డబ్బున్న వాళ్లకు మాత్రమేకా దు ప్రభుత్వపాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులు కూడా అందిస్తామని ప్రభుత్వం చెప్పడ మే కాకుండా చేసి చూ పించింది. ఓవైపు డిజిటల్ విద్యను ప్రోత్సహించడం తోపాటు,మరో వైపుఇంగ్లీష్ మీడియం బోదన తో విద్యార్థులకు ఉన్నత పాఠశాల నుంచే అంతర్జాతీయ ప్రమా ణాలతో కూడిన కంప్యూ టర్ బోధన ఉండాలన్న లక్ష్యం తో ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులకు ట్యాబు లను పంపిణీ చేయడం జరిగిం ది.ఈమేరకు బైజూస్ యాప్ అందుబాటులోకి వచ్చినప్ప టికి అందులో ఉండే కంటెంట్ కొను గోలుచేసే ఆర్థికపరిస్థితు లేని పేద తల్లిదండ్రులకు ఎలాం టి బాధలేకుండా ప్రభు త్వమే బైజూస్ కంటెంట్ ను కొనుగోలు చేసి ట్యాబుల్లో పొందుపర చడం జరిగిం ది. ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఇటీవల ట్యాబు లను మండలపరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనా యుడులు పంపిణీ చేశారు. బైజుస్ కంటెంట్లో ఉన్న ట్యాబులను ప్రభుత్వం విద్యార్థులకు అందించడంతో సబ్జె క్టులకు సంబంధించి ఏసమయం లోనైనా,ఎలాంటి సందేహాలు అయినాసరే నివృత్తిచేసుకునే అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూ షణరావు వెల్లడించా రు.మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## మోటార్ సైకిల్ పైశబరిమల దర్శనంకు

**- రావివలస నుంచిబైక్ యాత్ర ప్రారంభం**

**- బయలుదేరిన మార్కండేయ శర్మ తదితరులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ బంకుపల్లి మార్కండే యశర్మ గురుస్వామి సోమ వా రం మోటార్ సైకిల్ పై శబరి మల దర్శనంకు బయలుదేరా రు.ఈమేరకు గురు స్వామి మార్కండేయశర్మతో పాటు అరటికట్ల మన్మధరావుస్వామి లు శబరిమల యాత్రకు మోటా ర్ సైకిల్ పై బయలుదేరి వెళ్ళారు. గ్రామంలోని శివాల యం నుంచి ప్రారంభమైన ఈమోటా ర్ సైకిల్ యాత్రను శివాలయ ప్రధాన అర్చ కులు బ్రహ్మశ్రీ బంకుపల్లి సాంబమూర్తిశర్మ ప్రారంభించారు.ఈసందర్భంగా మార్కండే యశర్మ గురుస్వామి మాట్లాడుతూ 2011లో దాదా పు 45 రోజులు పాదయాత్ర ద్వారా శబరిమల వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా 2013 వసంవ త్సరంలో 23 రోజులు సైకిల్ యాత్ర ద్వారా శబరిమల వెళ్లడంజరి గిందని తెలిపా రు. ఈఏడాది మోటార్ సైకిల్ పై శబరి మలవెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మద్రాపు వెంకట నాయుడు పాల్గొన్నారు.